తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి
శనివారం
30 ఆగష్టు 2025
పేజీలు : 8

# వ్యవసాయ ప్రణాళిక లేకనే యూరియా కొరత

**రైతుల ఇబ్బందులను తొలగించాలి**
**ప్రబలే విషజ్వరాలను అరికట్టాలి**
**బత్తాయి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**
**విలేకర్ల సమావేశంలో జూలకంటి**

**మిర్యాలగూడ, ఆగస్టు 29 (జనంసాక్షి)**
కేంద్ర ప్రభుత్వం వివక్ష వైఖరి చూపడం, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు వ్యవసాయ ప్రణాళిక లేకపోవడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం కేవలం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని ఇందులో ఇప్పటి వరకు కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలు తప్ప దేశ ప్రజల అభివృద్ధి లేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వాలు లేని రాష్ట్రాలలో రాజకీయ కక్షతో పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ముందుగానే బఫర్ స్టాక్ నిలువ చేసుకోవాల్సినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అలా చేసుకోకపోవడం వల్ల ఇప్పుడు యూరియా కొరత ఏర్పడిందని, దీనివలన రైతులు క్యూ లైన్ లో రోజుల తరబడి నిలబడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అవసరమైన యూరియా తెప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అనేక ఇండ్లు కోల్పోయి నిరాశరాయులైయారన్నారు. విష జ్వరాలు, డెంగు, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు సోకి పేద, మధ్య తరగతి ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలు సరిగా లేక చనిపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య బృందాలను పంపించి వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. జర పీడితులతో ప్రభుత్వ ఆస్పత్రులు కిక్కిరిసి పోతున్నాయని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే విధంగా మొబైల్ టీం నుండి ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో స్థానిక సంస్థలు లేకపోవడం కారణంగా పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని దానిని మెరుగు పర్చాలన్నారు. నల్గొండ జిల్లాలో బత్తాయి రైతుల పరిస్థితి ఆగమ్యా గోచరంగా మారిందని రోజురోజుకు బత్తాయి పంట సాగు తగ్గిపోతుందని చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వం బత్తాయి పంటకు ధర కల్పించకపోవడం, రాయితీలు ప్రోత్సాహకలు ఇవ్వకపోవడంతో బత్తాయి రైతులు నష్ట పోతున్నారని చెప్పారు.



బత్తాయి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు జిల్లా కమిటీ సభ్యులు రేమిడాల పరుశురాములు, నాయకులు అప్పారావు, నగేష్, పి .అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ఉద్యానవన పంటలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి

**వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి**

వార్తా లోపలి పేజీలో

## జిల్లా విద్యార్థులు ఇంగ్లీషులో ముందంజలో ఉండాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లా విద్యార్థులు ఇంగ్లీషులో ముందంజలో ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ టీచర్లతో విద్యార్థులు ఇంగ్లీషు చదవడం, రాయడం, మాట్లాడడం మార్చి 2025 పదవ తరగతి ఫలితాల్లో ఇంగ్లీష్ సబ్జెక్టులో వచ్చిన మార్కులపై జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు.




వార్తా లోపలి పేజీలో

## నిజాయితీకి ప్రాణం పోసిందు..

**కోదాడ, ఆగస్టు 29 (జనంసాక్షి):**
కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన కొల్లూరు వెంకటేశ్వర్లు ఆటో నడుపుతూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. శుక్రవారం రోజు హుజూర్ నగర్ లో ఉన్నటువంటి అమృత హాస్పిటల్ వద్ద వృద్ధురాలని ఆటోలో ఎక్కించుకొని బస్టాండ్ లో దించి వెళ్లాడు వృద్ధురాలకు చెందిన లక్ష రూపాయల నగదు గలిగిన బ్యాగును ఆటోలో మరిచిపోయింది. బ్యాగును గమనించిన కొల్లూరు వెంకటేశ్వర్లు నిజాయితీగా బ్యాగును తిరిగి అ మహిళ దగ్గరికి వెళ్లి నగదును తిరిగి ఇవ్వడం జరిగింది. స్వార్థంతో కూడిన సమాజంలో ఇటువంటివారు ఉండటం చాలా అరుదు. ఇలాంటి వ్యక్తికీ నిస్వార్థంగా నిజాయితీగా తనకు దొరికిన లక్ష రూపాయల నగదును తిరిగి యజమానికి అప్పగించిన కొల్లూరు వెంకటేశ్వర్లను శుక్రవారం కోదాడ డి.ఎస్.పి ఎం శ్రీధర్ రెడ్డి ఆహ్వానించి అభినందించడం జరిగింది. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ కోదాడ ప్రజలు వెంకటేశ్వర్లు ఆటో నెంబర్ టీఎస్ 04 యు సి 8998 లో ప్రయాణం చేసి తనకు తగిన గుర్తింపును ఇచ్చి గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని డి ఎస్ పి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.



## గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**అభివృద్దే లక్ష్యంగా పలు సీసీ రోడ్ల కు ప్రారంభోత్సవాలు : ఎమ్మెల్యే పాయం**

**బూర్గంపహాడ్ ఆగష్టు 29 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని పారిశ్రామిక వాడ సారపాకతో పాటు గ్రామాల్లో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలో పర్యటించిన ఆయన సారపాక పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ, గాంధీ నగర్, భాస్కర్ నగర్, ఒడియా క్యాంపు, బొగ్గుసూర గుట్ట తదితర ప్రాంతాలలో సుమారు రూ. 85 లక్షల రూపాయలతో నిర్మించిన పలు సీసీ రోడ్లను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ గ్రామాలకు మౌలిక సౌకర్యాలు కల్పించడంలో భాగంగా సీసీ రోడ్లను నిర్మించడం జరిగిందని,



గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాశ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం గోదావరి బ్రిడ్జి వద్దకు చేరుకొని గోదావరి నదీ ప్రవాహ ఉధృతి ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కే ఆర్ కె ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, పంచాయతీరాజ్ డీఈ పొదెం వెంకటేశ్వర్లు, ఏఈ చారి, కార్యదర్శులు కంది మహేష్, తలగాని మురళి, శ్రీకాంత్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు కైపు శ్రీనివాసరెడ్డి, బాదం రమేష్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, చల్లా వెంకటనారాయణ, మహిమూద్ ఖాన్, కాంగ్రెస్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యార్థులు ఇంగ్లీషులో ముందంజలో ఉండాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ప్రైమరీ స్కూల్ నుంచే విద్యార్థులకు ఇంగ్లీష్ పై భయం పోగొట్టి ఇంగ్లీష్ పై ఇష్టం కలిగేలా చూడాలన్నారు.ప్రతి ఉపాధ్యాయుడు క్లాసులో ఇంగ్లీషులోనే మాట్లాడాలని, మొదట ఇంగ్లీషులో రీడింగ్, తరువాత రాయటం తదుపరి గ్రామర్ ద్వారా ఇంగ్లీష్ నేర్పించాలని, ఫ్రెండ్లీ టీచింగ్, ఆడియో వీడియో ద్వారా ఇంగ్లీష్ నేర్పించవచ్చని అన్నారు. ఇంగ్లీషులో 60 రోజుల ప్రణాళిక అమలు చేయాలని చెప్పారు.మొదటి నెల టెక్స్ట్ బుక్స్ చదివించాలని, రెండవ నెల ఇంగ్లీషు చూచి రాయడం, రోజు ఐదు పదాలు నేర్పించాలని ఈ పద్ధతి ప్రతి పాఠశాలలో అమలు కావాలన్నారు.అక్టోబర్ 29 నాటికి జిల్లాలోని అన్ని పాఠశాలల్లో ఇంగ్లీషు చదవడం, రాయడం రాని విద్యార్థులు ఉండకూడదని పేర్కొన్నారు.లాంగ్వేజ్ పరంగా ఫలితాలలో ముందు ఉండాలని అన్నారు.సమాజంలో మార్పు తీసుకుని రాగలిగే వారు ఉపాధ్యాయులు మాత్రమే అని అన్నారు.రోజు ఇంగ్లీష్ నేర్చుకుంటే అదే వస్తుందని, ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ నేర్పించే బాధ్యత తీసుకోవాలని అన్నారు.ఉపాధ్యాయులు నాణ్యత గల విద్య అందించి రాష్ట్రంలో సూర్యాపేట జిల్లాను ముందు వరుసలో ఉంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, కో ఆర్డినేటర్లు శ్రవణ్ కుమార్, రాంబాబు, పూలమ్మ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కట్టెల కామేశ్వరమ్మ మృతి

## కుటుంబానికి తీరనీ లోటు

**మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఒగ్గు సోమన్న, పాత్రికేయ బృందం**



**పెన్ పహాడ్, ఆగస్టు 29 (జనంసాక్షి) :**
కట్టెల కామేశ్వరమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఒగ్గు సోమన్న అన్నారు. శుక్రవారంమండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన నవ తెలంగాణ విలేకరి కట్టెల విజయ్ కుమార్ మాతృమూర్తి కట్టెల కామేశ్వరమ్మ 75 అనారోగ్యంతో గురువారం మృతి చెందగా శుక్రవారం ఆమె మృత దేహని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు మృతురాలికి నలుగురు కుమారులు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు చలిగంటి పుల్లయ్య , నల్లగంతుల సైదులు, మండల ఉపాధ్యక్షులు బోల్లి కొండ వీరస్వామి , కోశాధికారి నీలకంఠ జయరామ్, సహాయ కార్యదర్శి మీసాల నాగయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## కుంకుమ పూజతో సౌభాగ్యం సిద్ధిస్తుంది

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
సాక్షాత్ మహాలక్ష్మి దేవి కుంకుమలో వెలసి ఉంటున్నందున మహిళలకు కుంకుమ పూజతో సౌభాగ్యం సిద్ధిస్తుందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంగోత్ భావ్ సింగ్ అన్నారు.వినాయక నవరాత్రుల భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ 46వ వార్డు విద్యానగర్ లోని వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద శుక్రవారం మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రులు తొమ్మిది రోజులపాటు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు.సకల విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపతి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.వరుసగా మూడో సంవత్సరం కూడా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగోత్ సంధ్య, మద్దూరి సుధాకర్, పబ్బా ప్రకాష్, శ్రీరంగం కళ్యాణ్, మదూరి ఉపేందర్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సురవరంకు ఘన నివాళులు



కోదాడ, ఆగస్టు 29( జనం సాక్షి):
సీపీఐ జాతీయ నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం నిరుపేదలకు, బహుజనులకు, భారత కమ్యూనిస్ట్ పార్టీకి తీరని లోటు అని సిపిఐ పార్టీ కోదాడ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని తమ్మర బండ పాలెం లో కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమంతరావు పాల్గొని సురవరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి రాజకీయాల నుంచి జాతీయ రాజ కీయాల వరకు తన చివరి శ్వాస వ రకు రాజీపడని నిరాడంబర జీవి తం , తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని గుర్తు చేశారు. ఏఐఎస్ఎఫ్ నుంచి కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసినా, ఏనాడూ అహంకారం, అహంభావం తన దరిదాపుల్లోకి రానయకుండా సామాన్య జీవితం గడిపిన గొప్ప నాయకుడు అని కొనియాడారు తమ్మర గ్రామ శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొల్లు ప్రసాదు, ఏఐటియుసి ప్రాంతీయ నాయకులు పోతురాజు సత్యనారాయణ ,సిపిఐ సీనియర్ నాయకులు గొట్టిముక్కల కోటి నారాయణ , కమతం పుల్లయ్య, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు కొండ కోటేశ్వరరావు, నిడికొండ రామకృష్ణ, సిపిఐ నాయకులు పసుపులేటి గోవిందరావు, బత్తినేని శ్రీనివాసరావు, రాయపూడి కాటమరాజు, గోసు దిబ్బయ్య, మల్లారెడ్డి గూడెం బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

### బీజేపీ జిల్లా కోశాధికారి కాసాల జనార్ధన్ రెడ్డి



**చండూరు, ఆగస్టు 29 ( జనంసాక్షి ) :**
చండూరు మండల మరియు మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం భారతీయ జనతా పార్టీ చండూరు మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ లు ఆధ్వర్యంలో చండూరు మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు స్థానిక ఆర్డీఓ మరియు తహసీల్దార్ లకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా కోశాధికారి కాసాల జనార్దన్ రెడ్డి, బీజేపీ చండూరు మున్సిపల్ ఇంచార్జి బొడిగె అశోక్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ మండలంలో సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరుకు పోయాయని, వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. వివిధ గ్రామాలకు లింకు రోడ్లు లేవని, డ్రైనేజీల సమస్య వల్ల దోమలు అధికంగా ఉండి ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సత్వర చర్యలు చేపట్టాలని, వీటితో పాటు మండలంలోని సాగునీటి ప్రాజెక్టులైన శేషిలేటి వాగు ఫీడర్ ఛానల్, బెండలమ్మ చెరువు మరియు వెల్మకన్నె ఫీడర్ ఛానళ్ళ పనులను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే మున్సిపాలిటీలో ప్రభుత్వం నిర్మించిన పబ్లిక్ పార్కులకు తాళాలు వేసి నిరుపయోగంగా ఉంటున్నాయని, వాటిని వెంటనే ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, తడకమల్ల శ్రీధర్, రావిరాల శ్రీను, ఇరిగి ఆంజనేయులు, ఏనుగు వెంకట్ రెడ్డి, వరికుప్పల యాదగిరి, సామ వెంకట్ రెడ్డి, తీరందాసు శ్రీను ప్రధాన కార్యదర్శులు పడసనబోయిన శ్రీను, ఆవుల అశోక్ యాదవ్, మండల మున్సిపల్ ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, కోమటి ఓంకారం, చెనగాని శేఖర్, పల్లెగోని చంద్రమౌళి, కార్యదర్శులు బోయపల్లి సాయికుమార్, దోటి నవీన్, మండల మున్సిపల్ సీనియర్ నాయకులు నారపాక మహేందర్, నందికొండ శ్రీపాల్ రెడ్డి, బండమీది వెంకన్న, వీరమల్ల రాంశెట్టి, పులిజాల రవీందర్, మున్సిపల్ కోశాధికారి మంచుకొండ సాగర్, బూత్ అధ్యక్షులు గురిజాల కృష్ణ, చిట్టిప్రోలు వెంకటేశం, పున్న అరుణోదయ, బోయపల్లి కిరణ్, నలపరాజు సత్తయ్య, నిమ్మల వెంకన్న, పల్లపు స్వామి, సిరసవాడ శ్రీశైలం, నాయకులు బుర్కల సురేష్, తలారి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి





చౌటుప్పల్, ఆగస్టు 29 (జనం సాక్షి):
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ట్రినిటీ పాఠశాల చైర్మన్ కృష్ణారావు అన్నారు. భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని ట్రినిటీ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒలింపిక్స్‌లో భారతదేశానికి గర్వకారణంగా నిలిచిన ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకొని క్రీడా రంగంలో మరింత రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్, వెంకటేష్, గోపాల్, నరేష్, చందర్, గోవింద్, అరుణ, స్వరూప, స్వాతి, ఇందు, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు




# సిమెంట్ తయారీలో నాణ్యతలో మై హోమ్ సంస్థ ఎప్పుడు రాజీ పడదు

## అంతర్జాతీయ గుర్తింపు కలిగిన ఎన్ఎబిఎల్ సర్టిఫికెట్ ఆఫ్ అక్రిడేషన్ అందుకోవటం గర్వ కారణం

**మేళ్లచెరువు, ఆగస్టు 29 (జనంసాక్షి):**
సిమెంట్ తయారీలో నాణ్యతలో మై హోమ్ సంస్థ ఎప్పుడు రాజీ పడదని సంస్థ ప్రెసిడెంట్ , యూనిట్ హెడ్ యన్. శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ 1,2 %ఽ% 3 సిమెంటు రంగంలో అగ్రగామి అయిన యన్. ఏ. బి. యల్ అక్రిడేషన్ టెస్టింగ్ సర్టిఫికేట్ ను సాధించింది. ఎన్ ఎ బి ఎల్ సర్టిఫికెట్ ఆఫ్ అక్రిడేషన్ ను భారత ప్రభుత్వం చే గుర్తించబడిన న్యూ ఢిల్లీ కీ చెందిన నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఫర్ టెస్టింగ్ అండ్ క్యాలిబ్రేషన్ లేబరేటరీ సంస్థ సి.ఈ. ఓ వెంకటేశ్వరన్, డిప్యూటీ డైరెక్టర్ రాహుల్ జైన్ నుండి సంస్థ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ విజయ భాస్కర్ రెడ్డి అందుకున్నారు. శుక్రవారం ఈ సందర్భంగా సంస్థ ప్రెసిడెంట్, యూనిట్ హెడ్ యన్. శ్రీనివాసరావు మాట్లాడుతూఅంతర్జాతీయ గుర్తింపు కలిగిన ఎన్ ఎ బి ఎల్ సర్టిఫికెట్ ఆఫ్ అక్రిడేషన్ అందుకోవటం చాలా గర్వ కారణం అని, ఎన్ ఏ బి ఎల్ అక్రిడేషన్ పొందిన ల్యాబ్ నుండి వచ్చే ఫలితాలు కచ్చితంగా, స్థిరంగా శాస్త్రీయంగా ఉంటాయని తద్వారా సమయం, ఖర్చు తగ్గి సిమెంట్ కస్టమర్లకు మరింత నాణ్యతతో కూడిన సిమెంటును తయారు చేసి అందచేయడానికి దోహదపడుతుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో యాజమాన్యం సహకారంతో ఇటువంటి విలువైనటువంటి సర్టిఫికెట్లు పొందుతామన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిజ్ఞ

**చౌటుప్పల్, ఆగస్టు 29 (జనం సాక్షి):**
మండలం పరిధిలోని ఎస్. లింగోటం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సౌజన్యంతో స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల నిర్మూలనకు విద్యార్థులు, ఉపాధ్యాయులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్బంగా స్కోప్ మండల కోఆర్డినేటర్ బి. నరసింహ రాజు మాట్లాడుతూ విద్యార్థులను ఎవరైనా వేధించినా, బాల్య వివాహాలు జరిగినా తక్షణమే 1098, 100/112 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. స్థానిక అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, తహసీల్దార్, గ్రామ కార్యదర్శి, పాఠశాల ఉపాధ్యాయులకు సమాచారం అందించాలని కోరారు. . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యాయులు ఎండి. కాజా షరీఫ్, కె. సోని, కె. విజయ, ఎండి. నజీమైన్నిసా, తిరుమల బ్రహ్మచారి, అలాగే పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# అన్నదాతలకు తప్పని యూరియా తిప్పలు : ఉజ్జిని యాదగిరిరావు

**చింతపల్లి, ఆగస్టు 29(జనంసాక్షి)**
చింతపల్లి మండలం గ్రామాలలోని రైతులకు యూరియా సకాలంలో అందించాలని మునుగోడు మాజీ శాసనసభ్యులు ఉజ్జిని యాదగిరిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో రైతులకు యూరియా సకాలంలో అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో రైతన్నకు యూరియా దొరకని పరిస్థితి నెలకొంది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యల పరిష్కారంలో పూర్తిగా వైఫల్యం చెందాయని మండిపడ్డారు. గ్రామాలలో ప్రస్తుతం వరి పత్తి సాగు చేసిన రైతన్నకు యూరియా దొరకకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. యూరియా కొరత కారణంగా రైతులు పంటలు దెబ్బతినే పరిస్థితి నెలకొందని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వాలు స్పందించి రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, ఉజ్జిని అంజలరావు, కొలుకులపల్లి కొండల్, వెంకటయ్య, శ్రీశైలం, శేఖరాచారి, నరసింహ, రామకృష్ణ పాల్గొన్నారు...




# రైతులు ఉద్యానవన పంటలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి

## వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

**కొండమల్లేపల్లి, ఆగస్టు 29 (జనంసాక్షి):**
రైతులు వాణిజ్య పంటల కంటే ఉద్యానవన పంటలకు ప్రాధాన్యతను ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఉద్యానవన పరిశోధనా కేంద్రాన్ని వారు సందర్శించారు. అనంతరం కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఒకప్పుడు రైతు తాను పండించిన పంటలో నుంచే విత్తనం పెంచుకొని భద్రపరిచి మళ్లీ వచ్చే పంట వరకు వాడుకునే వారని, అంతటి ప్రాధాన్యత ఉన్న విత్తనం నేడు క్రమంగా రైతుల చేతిలో నుంచి బయటకు పోయిందన్నారు. విత్తనం రైతు చేతుల్లో లేకపోతే దేశానికి ఆహార భద్రతే లేకుండా పోవచ్చునని ఆందోళన వ్యక్తం చేశారు. భూసారం తగ్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత రైతులపై ఉందన్నారు. ఎరువులు చల్లడం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు మల్లాలన్నారు. భూసారం తగ్గడం వల్ల పంట దిగుబడి పడిపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మన పూర్వీకులు చేసిన పద్ధతుల్లోనే మళ్ళీ పంటల సాగు చేయాలని సూచించారు. రైతులు పురుగుల మందులు ఎరువుల వాడకం తగ్గిస్తే మంచిదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలో రుణమాఫీ అమలు చేయడం గొప్ప నిర్ణయం అన్నారు. ప్రభుత్వానికి నిధుల కొరత అప్పులు వడ్డీల చెల్లింపుల సమస్య ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ అమలు చేశారని ప్రశంసించారు. వ్యవసాయం రైతు సంక్షేమం అనే రెండు అంశాలే ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని రైతు రాష్ట్రవ్యాప్తంగా రైతులు స్థానిక సమాజం నుండి గణనీయమైన భాగస్వామ్యం లభించింది అని ఆయన అన్నారు. అనంతరం ఉద్యానవన పరిశోధనా కేంద్రంలో సిట్రస్ (సుమధుర నారింజ), ఇతర ఉద్యాన పంటల పరిశోధనల గురించి వాటి భవిష్యత్ అవకాశాల గురించి తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా నారింజ, నిమ్మ, తాళ, ఆయిల్ ఫామ్ వంటి ఉద్యాన పంటల సమస్యలపై చర్చించారు. ఉద్యాన పరిశోధనా సీనియర్ శాస్త్రవేత్త అండ్ హెడ్ అధికారి చీకూరి రాజా గౌడ్ వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి ఉద్యానవన పరిశోధనా అభివృద్ధిపై దృష్టి పెట్టామని నాణ్యమైన సిట్రస్ నాటల విక్రయాలు పెరిగినట్లు వివరించారు. మామిడి, జామ, సీతాఫలం, జామున్, సపోటా, తాళ వంటి పంటల తల్లి దెండలు నర్సరీల అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టామని కమిషన్ చైర్మన్ కు వివరించారు. బడ్జెట్ కొరత, సిబ్బంది కొరత, కార్మికులకు జీతాల కొరకు తగిన నిధుల లభ్యత సమస్యలు ఇటీవలే సాగునీటి అవసరాల కొరకు రూ. 45 లక్షల ఇరిగేషన్ పైప్ లైన్ అండ్ స్టోరేజ్ ట్యాంక్ కోసం మంజూరైన నిధుల వివరాలు వివరించారు. ఇది 117 ఎకరాలకు సాగునీటి అవసరాలు తీరుస్తుందని వారికి తెలిపారు. ప్రతి సంవత్సరం 30వేల నాణ్యమైన నారింజ నాటలు ఉత్పత్తి చేస్తూ ఉన్నామని రూ. 25 లక్షలతో హైటెక్ నర్సరీకు మంజూరైన నిధులు నర్సరీ విస్తరణ, నాణ్యమైన నాటల ఉత్పత్తికి ఉపయోగపడుతుందని కమిషన్ దృష్టికి తెలిపారు. వారివెంట కమిషన్ మెంబర్ కేబీఎన్ రెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి సుభాషిని, సీనియర్ వ్యవసాయ అధికారి యుగేందర్, దేవరకొండ ఉద్యాన అధికారి రవి నాయక్, మల్లేపల్లి వ్యవసాయ అధికారి రామకృష్ణుడు, దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, తేరా సత్యనారాయణరెడ్డి, రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కమ్మనైన అమ్మ భాష తెలుగు భాష..

## శ్రీ విద్యా భారతి పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం..



**తుంగతుర్తి ఆగస్టు 29 (జనంసాక్షి)**
కమ్మనైన అమ్మ భాష తెలుగు భాష అని అట్టి భాష ను కనుమరుగు కాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి తెలుగోడిపై ఉందని శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ పందిరి మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యా భారతి పాఠశాలలో తెలుగు భాషకు విశేష కృషి చేసిన గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు మేరకు ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవం ఈ సందర్భంగా తెలుగు భాషకు ఉన్న ఔన్నత్యాన్ని వివరించారు. దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు అని చెప్పిన చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా గత మెంతు ఘన కీర్తి కలవోడ అనే వేముల పెళ్లి గీతం ఆలపించిన తెలుగువారి రోమాలు నిక్కబడుచుకుంటాయని అన్నారు దేశంలో 22 అధికార భాషలకు గుర్తింపు కలిగిన భాషలలో తెలుగు భాష ఒకటని అన్నారు అట్టి తెలుగు భాషను కనుమరుగు కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడైన సురేష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట గోపాల్ లింగమూర్తి. రామచంద్రు ఈరోజీ అంబటి రమేష్. సరిత. అనిత. సునీత. రాధా. మున్ని స్వప్న తోపాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

❑ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా ముత్తరావు



**బోనకల్ ,ఆగష్టు 29 (జనంసాక్షి):**
మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానేయమంటూ అమరవీరుల స్ఫూర్తితో నిత్యం యువతి,యువకుల,విద్యార్ధుల, ప్రజా సమస్యలపై పోరాడే డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా 21వ మహాసభలు ఆగష్టు 31న మంచికంటి భవన్ ఖమ్మంలో జరుగుతున్నాయని జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ ముత్తరావు పిలుపునిచ్చారు.డివైఎఫ్ఐ జిల్లా మహాసభల జయప్రదానికై బోనకల్ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల విస్తృతంగా ప్రచారం చేస్తూ పోస్టర్లు,కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గుమ్మా ముత్తరావు మాట్లాడుతూ నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగాల అవకాశాలను కల్పించకపోవడం ఫలితంగా యువత అంత ఫెడధోరణులు పడుతుందని చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారు. సమాజంలో రోజురోజుకు గంజాయి, మద్య పానం వాడకం పెరిగిపోయిందని వాటి నిర్మూలనకై యువతను చైతన్యం చేస్తూ డి.వై.ఎఫ్.ఐ నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు. జిల్లా మహాసభలలో నేడు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున యువజన, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీర్మానాలు చేసి భవిష్యత్ కార్యాచరణ పోరాటాలకు సిద్ధం అయ్యేందుకు జరుతున్నాయని, ఈ మహాసభలను యువతి, యువకులు, విద్యార్థులు, ప్రజలు హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రోహిత్,నరేష్,బంక శ్రీను, అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## నాగులవంచ రైల్వే స్టేషన్ సమస్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావును కలిసిన చింతకాని బీజేపీ మండల అధ్యక్షులు కొండా గోపి..

**చింతకాని , ఆగష్టు 29 (జనంసాక్షి):**
చింతకాని మండలం నాగులవంచ రైల్వే స్టేషన్ లో ఉన్నటువంటి సమస్యలుపై రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ ఆఫీసులో కలిసి మెమోరడం ఇవ్వడం జరిగింది. ప్రధానంగా రైల్వేస్టేషన్లో ప్రయాణికులు కూర్చోవడానికి బల్లాలు, మంచినీటి సదుపాయాలు, విద్యుత్తు లైట్లు, ఫుట్ వర్ బ్రిడ్జి సమస్యలపై వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. వారు కూడా వెంటనే సానుకూలంగా స్పందించి రైల్వే వారితో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతకాని బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డిప్యూటీ సీఎం తనయుడు సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలు

**చింతకాని , ఆగష్టు 29 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నందిని విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చింతకాని మండల కేంద్రంలో బాణ సంచాలు కాల్చి,మిఠాయిలు పంచి, కేక్ కట్ చేసి సూర్య విక్రమాదిత్య జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనకు ఆరోగ్యం, ఆయురారోగ్యాల తో చల్లగా ఉండాలని మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్ లు తెలిపారుఈ కార్యక్రమంలోచింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచుమర్తి రామకృష్ణ చింతకాని మండల అధికారి ప్రతినిధి కూరపాటి కిషోర్, చింతకాని మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఇరవెండిలో పాఠశాల విద్యార్థుల అవస్థలు

బస్టాప్ వద్ద గుంతలతో యూనిఫాం బురదమయమవుతుందని ఆవేదన

**బూర్గంపహాడ్ ఆగష్టు 29 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఇరవెండి గ్రామంలో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రతినిత్యం ఉదయం గ్రామంలో బసెల్టర్ వద్ద పాఠశాలకు వెళ్లేందుకు యూనిఫాం వేసుకుని వెళుతున్నామని, అయితే ఆ ప్రాంతంలో గుంతల్లో నీరు నిలిచి ఉండటంతో వచ్చి పోయే వాహనాలతో మా యూనిఫాం బురదమయమవుతుందని ఆరోపిస్తున్నారు. బస్సు కోసం ఎదురుచూస్తున్న సమయంలో స్టాప్ ఉన్న ప్రదేశంలో ఉన్న తమపై వచ్చి పోయే వాహనాలు గుంతల్లో నుంచి బురదచిమ్మి వెళుతున్నాయని, దీంతో పాఠశాలకు సమయానికి వెళ్లలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు గుంతలతో ఉన్న రహదారికి మరమ్మతులు చేపట్టి విద్యార్థుల ఇబ్బందిని తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## చింతకాని మండలం తిర్లాపురం ఇంటిపై అనంతసాగర్ లో కోళ్ల ఫారంలో సోదాలు

వరంగల్ తాసిల్దార్ బండి నాగేశ్వరరావు స్వగ్రామం

**చింతకాని , ఆగష్టు 29 (జనంసాక్షి)**
వరంగల్ తాసిల్దార్ బండి నాగేశ్వరరావు ఇంటిపై ఏసీబీ అధికారులు దాడుల్లో భాగం గాసొంత జిల్లా ఖమ్మం లో సైతం సోదాలు నిర్వహించారు చింతకాని మండలం తిర్లాపురం ఇంటిపై అనంతసాగర్ లో కోళ్ల ఫారంలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు.ఆదాయానికి మించి కోట్లాది రూపాయల అక్రమాసులు కలిగి ఉన్నాడని ఈ శోధాలు చేయడం జరిగిందని ఏసిపి తెలిపారు. తాసిల్దార్ బండి నాగేశ్వరరావు ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నామన్నారు విచారణ చేపట్టే అంతవరకు ఏసీబీ అదుపులో ఉండాలని వారు వెల్లడించారు.

## పాఠశాలకు క్రీడా దుస్తులు అందజేసిన ఒగ్గు వెంకన్న

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుమ్మలపెన్పహాడ్ లో శుక్రవారం రోజు నేషనల్ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థుల కోసం 20వేల రూపాయల విలువ గల క్రీడా దుస్తులను దాత, ఒగ్గు వెంకన్న గారు అందజేశారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు పి. వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పి.వెంకన్న మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమన్నారు. ఇలాంటి దాతల సహకారంలో పిల్లలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎం శ్యామ్ కుమార్ మరియు. బి. లింగయ్య %ూణ% మరియు బొల్లెద్దు వెంకన్న గారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి దోహద పడతాయని ఇలాంటి దాతలు సహకారం పాఠశాలకు ఎంతో ఉపయోగమని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చూపాలని ఆకాంక్షిస్తూ దాతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కళ్లంచెర్ల చంద్రయ్య,, ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, బాలు, గోపిరెడ్డి,శ్రీలక్ష్మి మేడం,ప్రశంస, శ్రీనివాస్, పుష్పావతి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు అడిగితే అక్రమ అరెస్టులు చేస్తారా : సిపిఐ ప్రతినిధి బృందం






**ఖమ్మం , ఆగష్టు 29 (జనంసాక్షి):**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ వెంటనే మరమ్మతులు చేయాలని అంటూ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ మలేరియా పిచికారి చేయాలని అదేవిధంగా స్వాతంత్ర సమరయోధుడు కామ్రేడ్ మగ్దూం మోహిని దిన్ చిత్రపటాన్ని తొలగించిన చోట వెంటనే చిత్రీకరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఐ ప్రతినిధి బృందం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి కలవడానికి వెళ్లారు. కార్యాలయం లో ఉన్న కమిషనర్ పిఏ తో మెమోరాండం ఇస్తామని అడిగాం అని పిఎ అంతా బాగానే ఉంది కదా ఎక్కడ సమస్యలు ఉన్నాయి వాదనకు దిగారు కలుస్తాం అని చెప్తే కమిషనర్ కలవరు అని చెప్తూ గొడవ సృష్టించాడు అని అసలు ప్రజా సమస్యలు కమిషనర్ దృష్టికి తీసుకుపోనివ్వకుండా అడ్డుపడటం అసలు పి ఎ ఎవరు అని కమిషనర్ దగ్గరకి పంపిస్తారా లేదా అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహమ్మద్ సలాం, యానాల సాంబశివరెడ్డి, త్రీ టౌన్ ఏరియా కార్యదర్శి నూనె. శశిధర్ పిఏని నిలదీశారు. దాంతో ప్రజా సమస్యలు పట్టని పిఎ కమిషనర్ కు తప్పుడు సమాచారంతో పక్కదోవ పట్టించారు గొడవ ఏం జరిగిందని అడగకుండా బయటకు వచ్చి పోలీసు వాళ్ళతో అరెస్టు చేపించడం సిగ్గు చేష్టమైన విషయమని ప్రజా సమస్యలపై మాట్లాడేవారు అనిచివేస్తారా అసలు పిఏ ఎవరు మెమోరాండం చదవడానికి రోజుకి ఎంతమంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు దీన్నిబట్టి అర్థమవుతుందని కేవలం మైనార్టీ నాయకుడు కావడం వల్ల ఇలాంటి తప్పుడు కేసులు పెడుతున్నారని అరెస్టు చేపిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.

వెంటనే అలాంటి పిఎ నీ తొలగించాలని ప్రజలను స్వచ్ఛందంగా కమిషన్ కలవడం వల్ల ఇబ్బందులు చెప్పుకునే పరిస్థితిని అధికారులు తీసుకురావాలని ఇలాంటి బెదిరింపు చర్యలు మానుకోవాలని జిల్లా ప్రతినిధులకు సిపిఐ హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో నగర నాయకులు జాల నరసింహారావు డి శేఖర్ నాయక్ ఎస్ కే మీరా తదితరులు పాల్గొన్నారు. అధికారులు పోలీసుల మీద ఒత్తిడి తీసుకువచ్చి అరెస్టు చేపించడం సలాం ఖండించారు.

# 108 రకాల నైవేద్యాలతో ప్రత్యేక పూజలు

## అన్ని దానాల కన్నా అన్నదానం మహాదానం..





బాలాజీ నగర్ భక్తులు పాల్గొన్నారు..

**మణుగూరు, ఆగస్టు 29 (జనంసాక్షి):** గణనాధుడికి మూడో రోజు వాసవి నగర్ భక్తులు విశేష పూజలు నిర్వహించారు. శుక్రవారం బొజ్జ గణపతికి 108 రకాల ప్రసాదాలు తయారు చేసి నైవేద్యంగా సమర్పించారు. అలాగే అశోక్ నగర్ లోని ఎనిమిదవ గణపతి నవరాత్రులలో భాగంగా ఫోటో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. భక్తులు అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సుందరయ్య నగర్ లోని లక్ష్మీ గణపతికి కుంకుమ పూజ కార్యక్రమాన్ని మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు చేసారు. సిరి సంపదలు పాడి పంటలతో ఆయురారోగ్యా లతో జీవించే విధంగా మహా గణపతి ఆశీస్సు లు ఎల్లవేళల ఉండాలని భక్తులు కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం లోని వాసవి నగర్ అశోక్ నగర్ సుందరయ్య నగర్




# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**చంద్రుగొండ, ఆగస్టు 29 (జనంసాక్షి):** చంద్రుగొండ మండలంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా పలు పాఠశాలలో ఘనంగా తెలుగు ఉపాధ్యాయులను సన్మానించి భాష ఔన్నత్యాన్ని తెలియజేశారు.తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని యుపిఎస్ సీతాయిగూడెం పాఠశాలలో తెలుగు భాష ఉపాధ్యాయులు జె.రామ్ సింగ్ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఎం.సత్యనారాయణ హాజరై, తెలుగు భాష యొక్క మహత్తును వివరించారు. జీపిఎస్ తిప్పనపల్లి తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.వీరన్న, సీతాయిగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు లోకేష్, కృష్ణ, వీరన్న, కార్తికేయలతో పాటు పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.తెలుగు భాష పట్ల అభిమానాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని ఉపాధ్యాయులు, వక్తలు తెలియజేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ




**భువనగిరి, ఆగస్టు 29(జనంసాక్షి)** తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లాలో సెప్టెంబర్ 12న రోజున హైదరాబాదు దగ్గరలో ఇంద్ర పార్క్ వద్ద జేఏసీ మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.సీనియర్ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి మరియు ఉద్యమకారుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు గాజుల యాదగిరి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారులకు జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి మాట్లాడినారు ఉద్యమకారులకు 250 గజాల స్థలం 30 వేల పెన్షన్ మేనిఫెస్టో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టడం జరిగింది.

ఆ హామీలు అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 12 నాడు ఇంద్ర పార్క్ వద్ద వేల సంఖ్యలో మహా ధర్నా కార్యక్రమం జరుగుతుందని హక్కుల కోసం ధర్నా చేయడం జరుగుతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మోత్కూర్ మల్లేశం, డోలక్ యాదగిరి, ఏలూరు బాబు, గంధమల్ల, పరశురాములు, పావని, సుగుణమ్మ,చంద్రకళ, విజయలక్ష్మి,బైరు రామాంజనేయ గౌడ్, రాములు, గంధం మల్ల గోపాలు, మొగిలి పాక నరసింహ, మాటూరి కృష్ణమోహన్, బిక్షపతి, రంగయ్య ముఖ్యమైన ఉద్యమకారులందరూ పాల్గొనడం జరిగింది.



# గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

**మణుగూరు, ఆగస్టు 29 (జనంసాక్షి):** గణేష్ నిమజ్జనాన్ని అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేళ్లూరి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలోని గోదావరి నది వద్ద అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గణపతి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు నుంచి నిమజ్జనం మొదలవుతుందని వాటిని దృష్టిలో పెట్టుకొని అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత,పారిశుధ్యం, రోడ్ల ఘాట్ ప్రాంతంలో చెట్ల కొమ్మలు తొలగింపు, గుంతలు పూడ్చివేత, నిమజ్జన మార్గాల్లో విద్యుత్ లైన్ల తనిఖీ నిరంతర విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు, పోలీస్ బారికేడ్లు, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలచే బోట్లు ఏర్పాటు చేయడం జరుగుతోంది. అలాగే సింగరేణి నుంచి క్రేన్ , లైటింగ్, లైఫ్ జాకెట్లు అందుబాటులో ఉంచారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా 20 మంది గజ ఈతగాళ్లు ఫైర్ రెస్క్యూ టీం సహాయక చర్యలు చేపడతారని, వైద్య సహాయం కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. తాగునీరు, స్నాక్స్ ఏర్పాటు చేశామని తెలిపారు.భక్తులు సహకరించి, పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేష్ ఎంపీడీవో శ్రీనివాసరావు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ సీఐ నాగబాబు, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్, సింగరేణి, వైద్య, ఫైర్, మత్స్య ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ గ్రామపంచాయతీ ఆఫీసులో అఖిలపక్ష సమావేశం

## ఓటర్ లిస్టుల అభ్యంతరాలపై చర్చ




**బోనకల్, ఆగస్టు 29 (జనంసాక్షి):** త్వరలో జరగబోవు గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వార్డులుగా విభజిస్తూ ఓటర్ లిస్టు బోనకల్ గ్రామపంచాయతీ ఆఫీసులో ఉంచడం జరిగింది.ఈ సందర్భంగా బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి శుక్రవారం గ్రామపంచాయతీ ఆఫీసులో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఓటర్ లిస్టులో అభ్యంతరాలు ఏమైనా ఉంటే ఈ నెల 30వ తారీఖు లోపు తెలియజేయాలని, కొత్త ఓట్లు చేర్పించుటకు దరఖాస్తును ఎమ్మార్వో ఆఫీసులో అందజేయాలని సూచించారు. ఈ అఖిలపక్ష సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తేళ్లూరి రమేష్, మోర్ల నరసింహారావు, బిజెపి నాయకులు గుగులోతు నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటపల్లి స్వామి, యార్లగడ్డ కృష్ణయ్య, బీపీ నాయక్, పాసంగలపాటి కోటేశ్వరరావు, యార్లగడ్డ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తప్పు ఎవరిది? శిక్ష ఎవరికి?



**మధిర, ఆగస్టు 29 జనం సాక్షి:** మధిర మండలం తొండల గోపారం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ కొరకు కొనుగోలు చేసిన ట్రాక్టర్ 9 కిస్తీలు బకాయి ఉన్నందున గ్రామపంచాయతీ ట్రాక్టర్ కొనుగోలుకు ఆనాటి గ్రామ ఉపసర్పంచ్ చేబ్రోలు రాజేశ్వరిలి సన్న కారు కౌలు రైతు తాను ఆనాడు గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు గ్యారెంటీసైన్ చేశారు.గ్రామపంచాయతీ పాలకమండలి లో ఉన్నంతకాలం కిస్తీలు పెండింగ్లో లేకుండా సకాలంలో చెల్లించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ పాలకమండలి పరిపాలన రద్దుచేసి ప్రత్యేక అధికారులను నియమించి నేటికీ 19 నెలలుగా పరిపాలన సాగిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడం వల్ల గత తొమ్మిది నెలలుగా కిస్తీలు చెల్లించడం లేదు. మండలంలో ఒక్క తొండల గోపారం మాత్రమే కాదు అనేక గ్రామాల పంచాయతీలలో ఇదే పరిస్థితి నెలకొంది. తొండల గోపారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ (మాజీ) చేబ్రోలు రాజేశ్వరి గారి వ్యక్తిగత ఎకౌంటును మధిర ఎస్బిఐ బ్రాంచ్ నందు హోల్డ్ లో పెట్టడం జరిగింది. ఇట్టి విషయమే విచారించగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ తాలూకా కిస్తీలు చెల్లించనందువలన మీ అకౌంట్ హోల్ లో పెట్టడం జరిగిందని బ్రాంచ్ మేనేజర్ మరియు ఫీల్డ్ ఆఫీసర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన గ్రామపంచాయతీ నిధుల నుండి కిస్తీలు చెల్లించే బాధ్యత గ్రామ పరిపాలన అధికారి మరియు ఇన్చార్జ్ అధికారుల బాధ్యత అవుతుంది. తమ పదవీకాలం ముగిసిందని తమ ఎకౌంట్లో ఉన్న డబ్బులు పిల్లలు చదువు కోసం అత్యవసర అవసరాల కోసం నిర్దేశించుకున్న డబ్బులను హోల్డ్ నుండి తొలగించి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అయినా సదరు మేనేజర్ మరియు ఫీల్డ్ ఆఫీసర్ మీ ఆధార్ కార్డు పై ఎన్ని ఎకౌంట్ ఉంటే అన్ని అకౌంట్లను హోల్డ్ లో పెడతాము అని బెదిరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వంతో మాకు సంబంధం లేదు. నిధులు వస్తాయో రావో మాకు తెలియదు మీరు కనీసం రెండు కిస్తీలు చెల్లించండి అప్పుడు మీ ఎకౌంటును ఓల్డ్ నుండి తొలగిస్తాము అని బదులు చెప్పారు. ఇట్టి విషయమై చేబ్రోలు రాజ్యలక్ష్మి గ్రామపంచాయతీ అధికారులను మండల పరిషత్ అధికారులను సంప్రదించగా కిస్తీలు చెల్లించాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ దేనని రాజ్యలక్ష్మి గారి ఎకౌంటును హోల్డ్ నుండి తొలగించాలని అధికారులు విజ్ఞప్తి చేసిన సదరు బ్యాంకు ఉద్యోగులు కనికరించలేదు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడంలో విఫలం కావడం, గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడం, మండలంలో జిల్లాలో ఏ బ్యాంకు లోను ఇలా ప్రజాప్రతినిధులను ఇబ్బంది పెట్టిన దాఖలాలు లేకపోయినప్పటికీ ప్రత్యేకించి వీరిని ఎందుకు ఇలా వేధిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలకు గ్రామ అభివృద్ధి కోసం సహకరించే వారికి శాపంగా మారింది. మానవయ్య దృక్పథం లేకుండా వాస్తవాలను గ్రహించకుండా తమ అధికారాలు అడ్డం పెట్టుకొని సాధారణ ప్రజలను వేధించే అధికారులకు మంచి అవకాశం గా పరిస్థితులు మారాయని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మండల సైదులు మాట్లాడుతూ వెంటనే రాజ్యలక్ష్మి గారి ఎకౌంటును హోల్డ్ నుండి తొలగించాలని గ్రామపంచాయతీ నుండి చెల్లించాల్సిన కిస్తీలను పంచాయతీ అధికారులు చెల్లించాలని గ్రామపంచాయతీ లకు ఇవ్వాల్సిన నిధులు ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే చేబ్రోలు రాజ్యలక్ష్మి కుటుంబానికి అండగా సిపిఎం పార్టీ పోరాడుతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఎర్రుపాలెం పార్టీ కార్యదర్శి మద్దాల ప్రభాకర్ పార్టీ నాయకులు ఎలిజాల గోపి మరియు ఇతరులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# త్రివేణిలో జాతీయ క్రీడా దినోత్సవం




**ఖమ్మం, (జనంసాక్షి):**
భారత మేటి హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపల్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా తమ ప్రతిభను చాటి పాఠశాలకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా విషయాలతో పాటుగా క్రీడలు పట్ల కూడా అభిరుచి కలిగించే కార్యక్రమాలను మరిన్ని చేపట్టి వారిని సర్వతో అభివృద్ధిగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొత్త లంకపల్లి గ్రామపంచాయతీ సమస్యలకు నిలయం : సిపిఎం

## శిథిలమైన గిరిజన విద్యార్థుల పాఠశాల భవనం




**పెనుబల్లి, ఆగస్ట్ 29 (జనంసాక్షి)**
పెనుబల్లి మండలం కొత్తలంక పల్లి గ్రామపంచాయతీ లోని అనేక సమస్యలతో ప్రజలు అల్లాడిపోతున్నారని తక్షణమే సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్రావు డిమాండ్ చేశారు, శుక్రవారం సిపిఎం లంకపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పరిశీలనలో అనేక సమస్య లు వెలుగు చూసాయని విటల్ తెలిపారు,కొత్తలంక పల్లి గిరిజనులు మంచినీళ్లట్యాంక్ ద్వారా రాక ఇబ్బందులకు గురవుతున్నారని, చెత్తాచెదారం రోడ్డు పక్కన వేయడం వల్ల దుర్వాసనకుప్రజలు జబ్బుల భారీన పడుతున్నారని అన్నారు, గిరిజన పిల్లలు చదువుకుంటున్న పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరిందని, సుందరయ్య కాలనీ మురికి నీటితో నిండిపోయినదని, దీని వలన అనేక అంటూ వ్యాధులు సంభవిస్తున్నాయనిన్నారు, ఈ సమస్యలు పరిష్కారం చేయాలని, గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం నాయకత్వాన ధర్నా నిర్వహించి, గ్రామపంచాయతీ కార్యదర్శి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయటంలో అధికారులు వైఫల్యం చెందారనిఅన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు తడికమళ్ళ చిరంజీవి, పోతిని కొరయ్య, పోతన బుచ్చాలు, చిలక రమణ, కాలసాని శ్రీనివాసరావు, గుడిమెట్ల బాబు, పోతిని సత్యనారాయణ, గొల్లమందల సరస్వతి, సర్దార్, వట్టిగ బజార్, పి. లక్ష్మయ్య, రేసు పద్మ, చిలకా రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ ఆదేశానుసారం
# కాంగ్రెస్ నాయకుల వరద ప్రాంతాల పరిశీలన



**పెనుబల్లి, ఆగస్ట్ 29 (జనంసాక్షి)**
సత్తుపల్లి ఎంఎల ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆదేశానుసారంశుక్రవారం గత నాలుగు రోజుల నుంచి కురిసిన భారీ వర్షాలకు వి యం బంజర్ గ్రామములోవరద ప్రాంతాలను స్థానిక కాంగ్రెస్ నాయకులు పరిశీలించడం జరిగింది, గ్రామంలో కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయని, సమస్యను ఎం ఎల్ ఏ దృష్టికి తీసుకెళ్తామని స్థానిక నాయకులు గ్రామస్తులకు వివరించారు, అనంతరం గడప గడపకు ఇందిరమ్మ సంక్షేమ పథకాలు కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది, కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గోగినేని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోట్టి కాంతయ్య, వంగా నిరంజన్ గౌడ్, భూక్య పుల్లయ్య, తాళ్లూరు రవి, గ్యాస్ చౌదరి,ఆచంటి శ్రీనివాసరావు,భూక్య ప్రసాద్, ముత్తుం సత్యం,వంగా వెంకటేశ్వరరావు, చదరాశిపల్లి అంకమ్మరావు,గంధం దుర్గయ్య,తురపాటి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 11 పశువులు పట్టివేత.. గోశాలకు తరలింపు



**పోచంపల్లి, ఆగస్టు 29 (జనంసాక్షి):**
పోచంపల్లి మండల పరిధిలో శుక్రవారం తెల్లవారు జామున 4.30 గంటల సమయంలో మహీంద్రా బోలెరో వాహనం (నంబరు: AP39WB6205) లో అక్రమంగా పశువులను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తునికి చెందిన ఆవల నానాజీ, రుత్తల రమేశ్, గోళ్ళ వెంకటరమణ అనే వ్యక్తులు హైదరాబాద్ బహదూర్‌పూర్ కాబేళ్లకు గోవు-1, ఎద్దులు-5, మగ దూడలు-4, ఆడ దూడ-1 (మొత్తం 11 పశువులు) ను పెద్దరావులపల్లి %-% పోచంపల్లి మార్గంలో తరలిస్తుండగా, పెద్దరావులపల్లి గ్రామ శివారులో పోలీసులు వాహనాన్ని ఆపి పట్టుకున్నారు. తదుపరి పశువులను రాజాపేట మండలం, చల్లూర్‌లోని సహాయోగ నందిశాల గోశాలకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు.

# ప్రశాంతినగర్‌లో సిపిఎం సర్వే




**ఖమ్మం, (జనం సాక్షి):**
ఖానాపూర్ హవేలీ 6వ డివిజన్ ప్రశాంతి నగర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే నిర్వహించారు. రోడ్లు డ్రైనేజీలో అస్తవ్యస్తంగా ఉండడం, నిన్న మొన్న టి వర్షాలకి ఇండ్లలోకి నీళ్లు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించారు. తక్షణమే ఈ సమస్య పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఖానాపురం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఖానాపురం హవేలీ సిపిఎం నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, డివిజన్ కమిటీ సభ్యులు కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, నాయకులు కారుమంచి పవన్, జట్ల ఆనందరావు, తిప్పర్తి నరసింహ, గాలి అంజయ్య, వేదగిరి మురారి, ఎంద్రపల్లి కిరణ్, పిన్నింటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓసి విస్తరణలో ఆదివాసులకు న్యాయం చేయాలి




**మణుగూరు, ఆగస్టు 29 (జనంసాక్షి):**
మణుగూరు మండలం తిర్లాపురం గ్రామ ఆదివాసులకు ఓసి విస్తరణలో తీవ్ర అన్యాయం జరిగిందని ఆదివాసి సింగరేణి ల్యాండ్ లూజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడి నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం వాసవి నగర్ లోని గిరిజన భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు... ఓసి విస్తరణలో ఆదివాసీల ఆమోదం లేకుండా గ్రామ సభలు నిర్వహించి మాకు తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. ఫిబ్రవరి నెలలో ఏర్పాటు చేసిన గ్రామసభలో 182 మంది హాజరైతే 266 ఆమోదం తెలిపారని ,పీసా చట్టానికి విరుద్ధంగా తీర్మానాలు చేశారని అన్నారు.తిర్లా పురం గ్రామ పంచాయతీలో మొత్తం 813 ఎకరాలకు గాను 80 శాతం ఆదివాసీల భూములే ఉన్నాయని వారికి సరైన ప్యాకేజీ తో పాటు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని అన్నారు.బి టి పి ఎస్ లో భూములు కోల్పోయిన వారికి ఏ విధంగా ఉద్యోగాలు కల్పించారో అదేవిధంగా సింగరేణి సంస్థ కూడా మాకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తప్పుడు నివేది కలిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సోడే రవికుమార్ జనరల్ సెక్రెటరీ కుంజా ఆనంద్, కుంజా వెంకటేశ్వర్లు, కారం నరసింహారావు, గణేష్, సతీష్ ,నాగశర్మ, నాగేశ్వరరావు, తిర్లాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైద్యుడు రాంప్రసాద్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**చౌటుప్పల్, ఆగస్టు 29 (జనం సాక్షి):**
ఇటీవల అకాల మరణం చెందిన పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు శికలంమెట్ల రామ్ ప్రసాద్ కుటుంబ సభ్యులను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ్ ప్రసాద్ ఎన్నో ఏళ్లుగా ప్రజలకు వైద్య సేవలు అందించి, ఎంతో మంది ప్రాణాలను కాపాడారని కొనియాడారు. ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు.

# బంగారం దొంగతనం కేసులో మరో నిందితుని అరెస్ట్

- వెస్ట్ బెంగాల్ లో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- 25 తులాల ఆభరణాలు, నగదు స్వాధీనం
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని సాయిసంతోషి జువెలరీస్ లో జరిగిన బంగారం దొంగతనం కేసును జిల్లా పోలీస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని దొంగలను అరెస్ట్ చేశామని, సహకారం లేని తెలియని ప్రాంతంలో పోలీస్ టీమ్స్ కష్టపడి పని చేశారని జిల్లా ఎస్పీ నర్సింహ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుని అరెస్ట్, కేసు వివరాలు వెల్లడించారు. సూర్యాపేట పట్టణంలోని సాయి సంతోషి జువెలర్స్ నందు జరిగిన దొంగతనం కేసులో ఇప్పటి వరకు నలుగురు దొంగలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మొదట అరెస్ట్ చేసిన ఏ7 నిందితురాలు యశోద నుండి 14 తులాల బంగారం, వెస్ట్ బెంగాల్ లో అరెస్ట్ చేసిన ఏ4 నిందితుడు మాలిక్ మొల్ల నుండి సుమారు 55 లక్షల విలువైన 554 గ్రాముల బంగారం రూ.87 వేల నగదు, ఖమ్మంలో అరెస్ట్ చేసిన అమర్ బట్ నుండి రూ.5 వేల నగదు,ఈ నెల 26న వెస్ట్ బెంగాల్ లో అరెస్ట్ చేసిన నింది తుడు ఏ5 జషిముద్దిన్ నుండి 25 లక్షల విలువైన 25 తులాల బంగారం రూ.4.85 లక్షల నగదు రికవరీ చేశామని తెలిపారు.ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తు చేశామన్నారు. సాంకేతిక ఆధారాలు, వనరులను సద్వినియోగం చేసుకుని ఢిల్లీ, గోవా, జార?ండ్, బీహార్, బెంగాల్ రాష్ట్రాల్లో, నేపాల్ సరిహద్దుల్లో ప్రత్యేక బలగాలు నిఘా ఉంచి ఇప్పటి వరకు ఈ కేసులో ముందుకు వెళ్లినట్లు చెప్పారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పట్టణ సీఐ వెంకటయ్య, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ అధ్వర్యంలో ప్రత్యేక బృందాలు మనకు సహకారం లేని, తెలియని ప్రాంతంలో కష్టపడి పని చేశారన్నారు.ఇదే దర్యాప్తు కొనసాగిస్తూ ఈ కేసులో మిగిలిన వారిని కూడా పట్టుబడి చేస్తామని తెలిపారు. సూర్యాపేట పట్టణంలోని సాయి సంతోషి జువెలరీస్ లో జులై 21న రాత్రి బంగారం దొంగతనం జరిగిందని, 2.5 కేజీల బంగారం, డబ్బులు పోయినట్లు ఆ షాపు యజమాని ఇచ్చిన ఫిర్యాదుపై సూర్యాపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.దీనిలో భాగంగా జులై 27న సూర్యాపేట పట్టణంలో అనుమానాస్పదంగా ఉన్న ఖమ్మం పట్టానికి చెందిన ఏ7 యశోద అనే మహిళను అరెస్టు చేసి 14 తులాల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.యశోద ఒప్పుకోలు ప్రకారం మొత్తం ఏడుగురు నిందితులు నేరంలో బాగమైనట్లు గుర్తించామన్నారు.పోలీసు ప్రత్యేక బృందం వెస్ట్ బెంగాల్ కు వెళ్ళి సాంకేతిక ఆధారాలు, నమ్మదగిన సమాచారంతో మరో నిందితుడు వెస్ట్ బెంగాల్, మల్దా జిల్లాకు చెందిన ఏ5 జషిముద్దీన్ అనే వ్యక్తిని ఈ నెల 26న మాల్డా జిల్లా, రత్వా పోలీస్ స్టేషన్ పరిధి ఒకేరా చాంద్-పరా మండలం అందారు గ్రామంలో అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. జషిముద్దీన్ నుండి రూ.25 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.4,84,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.మిగిలిన నిందితుల కోసం పోలీసు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని, త్వరలో నిందితులను పట్టుకుని సొత్తు రికవరీ చేస్తామన్నారు. ఈ కేసులో బాగా పని చేసిన సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్య, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సిసిఎస్ హరికృష్ణ, ఎస్ఐలు గోపికృష్ణ, శివతేజ, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ కర్ణాకర్, శ్రీరాములు, కృష్ణ, శ్రీనివాస్, పాలకీడు సైదులు, ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, టెక్నికల్ టీం సుధాకర్, సుమర్, సైబర్ సెక్యూరిటీ టీం సైదులు, మహేష్, పట్టణ పోలీసు సిబ్బందిని రివార్డ్ తో అభినందించారు.



# పేదలకు ప్రభుత్వ వైద్యం అందేలా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**హుజూర్ నగర్, ఆగస్టు 29 (జనంసాక్షి):** పేదలకు ప్రభుత్వ వైద్యం అందేలా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని 14వ వార్డు ఇందిరమ్మ కమిటీ నెంబర్ దగ్గుపాటి బాబురావు అన్నారు. శుక్రవారం దగ్గుపాటి బాబురావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గ పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి పోలేక వేల రూపాయలు ఖర్చు పెట్టే సోమత లేక వాళ్ల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని దూర ప్రాంతాలకు వెళ్లకుండా మెరుగైన వైద్యం కోసం హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మంత్రి ఉత్తమ్ చేశారు. రూ. 3.60 కోట్లతో ఓపి బ్లాక్ నూతన విభాగం , దోభీ ఘాట్, పార్కింగ్ షెడ్లు కు శంకుస్థాపన, రూ 1.25 కోట్లతో డయాలసిస్ సెంటర్, రక్త నిధి కేంద్రాల ప్రారంభోత్సవం, రూ 3.15 కోట్లతో సిటీ స్కాన్ మిషన్ ప్రారంభం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో 100 పడకల హాస్పిటల్ కూడా మంత్రి ఉత్తమ్ వలనే సాధ్యమైందన్నారు. రక్త నిధి స్టోరేజీ రూమ్ ఏర్పాటు చేశారు దీనివలన గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ టైం లో రక్తం కోసం దూర ప్రాంతాలకు పోకుండా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. డయాలసిస్ పేషెంట్లకు, యాక్సిడెంట్ అయిన వారికి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఉపయోగకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడపంగు రాము, 15వ వార్డు ఇందిరమ్మ కమిటీ మెంబర్ కోల్లపూడి దయాకర్, హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి కస్తాల రవి, కోల్లపూడి ప్రవీణ్, కోల్లపూడి కళ్యాణ్, ఉండేటి కిషోర్, ఊదరి రంజిత్, దాసరి అరుణ్, నారాయణ, రాయరాల జోజి, దేవమణి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన వేడుకల స్థలాన్ని పరిశీలించిన అధికారులు



**దేవరకొండ ఆగష్టు 29(జనంసాక్షి)** దేవరకొండ లో త్వరలో జరగబోయే వినాయక నిమజ్జన వేడుకల సందర్భంగా శుక్రవారం సిఐ పి వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ అధికారులతో కలిసి కొండ భీమనపల్లి చెరువు వద్ద, పట్టణంలో పురవీధుల గుండా పర్యటించారు. వినాయక శోభయాత్ర, ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రాంతాల పరిశీంచారు. వినాయక విగ్రహాల ఊరేగింపులు క్రమబద్ధంగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి , మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, విద్యుత్ శాఖ ఏఈ రాజేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి మైనుద్దీన్



**దేవరకొండ, ఆగష్టు 29(జనంసాక్షి)** యూరియా రైతులకు అందుబాటులో ఉంచి బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాని శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా చేసారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి మైనుద్దీన్ పాల్గొని మాట్లాడుతూ రైతులకు అందుబాటులో యూరియా ఉంచాలని, వర్షాకాలం అదును సమయంలో యూరియా లేకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాకు గాను 35 వేల మెట్రిక్ టన్నులు రావడం రైతులకు సరిపోవడంలేదని అన్నారు.మిగిలిన 15వేల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే అందించి రైతులకు ఇబ్బందులను తొలగించాలని కోరారు. యూరియా బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న దళారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,అధికారుల నిర్లక్ష్యం వైఖరి విడనాడాలని ఆయన అన్నారు. బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకొని ఎడల రైతు సంఘం ఆధ్వర్యంలో పోలీసులకు పట్టించి కేసులు పెట్టిస్తామని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు సుదర్శన్ రెడ్డి,పళ్ళ రంగారెడ్డి సిపిఐ నాయకులు ఉప్పునూతల వెంకటయ్య వై పాండురంగారెడ్డి,నూనె రామస్వామి, జూలురి వెంకటరాములు,ఎండి మాహీనుద్దీన్,మొగిళ్ల వెంగళయ్య,కిన్నెర యాదయ్య,కృష్ణారెడ్డి యాదవ రెడ్డి,కాటం గోవర్ధన్ మహేష్,మల్లేష్,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

# వీధి కుక్కల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

## మున్సిపల్ కమిషనర్ మల్లేశం



**చండూరు, ఆగష్టు 29 ( జనంసాక్షి ) :** వీధి కుక్కల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని చండూరు మున్సిపల్ కమిషనర్ మల్లేశం అన్నారు. శుక్రవారం పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా వీధి కుక్కల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని చండూరు మున్సిపల్ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ కమిషనర్ మల్లేశం, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ నాగ మల్లేశ్వరరావు లు హాజరై మాట్లాడుతూ కుక్క కాటు నుండి స్వీయ రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వాటికి దగ్గరగా నడుస్తూ భయపెట్టి రాళ్లు, కర్రలతో దాడి చేస్తే, అవి మన మీదకు కరవడానికి వస్తాయని, అదేవిధంగా చిన్న కుక్కపిల్లల దగ్గరకు వెళితే తల్లి కుక్క కరిచే ప్రమాదం ఉందని తెలిపారు. వీధి కుక్కల దాడులను నివారించడానికి విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని, వాటిని రెచ్చగొట్టకూడదని తెలిపారు. వీధి కుక్కలకు దూరంగా ఉండాలని, వాటికి ఆహారం వేయకూడదని, అవసరమైతే సమీపంలో పెద్దలకు లేదా అధికారులకు తెలియజేయాలని తెలిపారు. కుక్క కరిస్తే వెంటనే సబ్బుతో గట్టిగా ఒత్తి కడిగి సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి రేబిస్ వ్యాధి నిరోధక టీకా వేయించుకోవాలని తెలిపారు. కుక్క కరిచిన 24 గంటల లోపు టీకాను వేయించుకోవాలన్నారు. పాఠశాల విద్యార్థులకు పెంపుడు కుక్కల గురించి అవగాహన లేకపోవడం వల్లే వాటి బారిన పడుతున్నారని, దీనిని నియంత్రించడానికి విద్యార్థులకు కూడా సరియైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే గాంధీజీ పాఠశాలలో ఇట్టి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎం. అరవింద రెడ్డి, వార్డు ఆఫీసర్ పూర్ణచంద్రరావు, డైరెక్టర్ సరికొండ వెంకన్న గౌడ్, ప్రిన్సిపల్ భార్గవ్, బిల్ కలెక్టర్ మహేష్, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన,ప్రజా సమస్యల పై డీవైఎఫ్ఐ పోరాటాలు

**దేశంలో మోడీ డైవర్షన్ రాజకీయాలు**

**జిల్లాలో బలమైన యువజనోద్యమాలు**

**కారేపల్లి మండల మహాసభలో డీవైఎఫ్ఐ నేత చింతల రమేష్**





**కారేపల్లి, అగష్టు 29 (జనంసాక్షి) :**
యువజన, ప్రజా సమస్యలపై డీవైఎఫ్ఐ నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండల మహాసభ భాగం రామనర్సయ్య భవన్‌లో దారావత్ వినోద్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో చింతల రమేష్ మాట్లాడుతూదేశంలో మోడీ డైవర్షన్ రాజకీయాలు నడిపిస్తున్నారని, మతం, యుద్ధం వైపు దృష్టి మరలుస్తూ తన అధికారాన్ని కాపాడుకుంటున్నాడని విమర్శించారు. యువతకు బీజేపీ మోడీ ప్రభుత్వం ఏడాది రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఇచ్చారని,నేడు ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ పరం చేస్తూ నిర్వీర్యం చేస్తూ ఉన్న ఉద్యోగాలను తీసివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని రాజ్యాంగ సంస్థలను తమగుప్పెట్లో పెట్టుకోని ఆధికారం కోసం బరితెగిస్తున్నారన్నారు. ప్రత్యేక ఓటర్ సవరణ (సర్)పేరుతో ప్రతిపక్షాల అనుకూల ఓట్లను తొలగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ అమలు చేయకుండా కల్లబల్లి కబుర్లు చెప్తూ కాలం వెళ్లదీస్తుందన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు ఇవ్వడంలో విఫలం చెందారన్నారు. ఖమ్మం జిల్లాలో బలమైన పోరాటాల రూపకల్పనకు ఆగస్టు 31న ఖమ్మం మంచికంటి భవన్ లో డీవైయఫ్ఐ జిల్లా మహాసభలు జరుగుతున్నాయన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**
డీవైఎఫ్ఐ కారేపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష,కార్యదర్శులుగా ధారావత్ .వినోద్, ఆదెర్ల వినయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల ఉపాధ్యక్షులుగా భరత్,నరేష్, కిన్నెర కిరణ్, గడ్డం.దీలిఫ్, సహాయ కార్యదర్శులుగా నవీన్, నరేందర్, సంపత్, సాంబ కమిటీ సభ్యులుగా వెంకటేష్, శ్రీధర్, అనిల్, రణధీర్, సలీమ్, రఘు, నాగరాజు లు ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయు మండలకన్వీనర్ కే. నరేంద్ర, అదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షు లు వజ్జా రామారావు తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలు చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు

**కారేపల్లి,అగష్టు29(జనంసాక్షి):**
కారేపల్లి మండలం మున్నూరు కాపు సంఘం నాయకులు వాకాటి సురేష్ మాతృమూర్తి సుజాత సంస్మరణ కార్యక్రమంలో శుక్రవారం జరిగింది. వైఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన సంస్మరణ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, మున్నూరుకాపు సంఘం నాయకులు హాజరై సుజాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. వాకాటి సురేష్‌ను కలిసి సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, నాయకులు అడపా పుల్లారావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, వజ్జా రామారావు, కరకపల్లి రాయమల్లు, ముండ్ల ఏకాంబరం, సీపీఐ(ఎంఎల్) నాయకులు వై.ప్రకాష్, జానకీ, సీపీఐ నాయకులు ఉంగరాల సుధాకర్, మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గమిడి నరసింహారావు, ముత్యాలసురేష్, నాయకులు తేళ్ల శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు, కేతిమళ్ల శ్రీను, పోట్లకాయల రమేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి -చిట్యాల రహదారి పై నాగిరెడ్డి పల్లి దగ్గర హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి డిమాండ్



**భువనగిరి,రూరల్ఆగష్టు 29(జనం సాక్షి )**
భారతీయ జనతా పార్టీ భువనగిరి మండల అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో అకాల వర్షాల తో భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి మరియు సిరివెనికుంట గ్రామలలో గల రహదారిపై వాగులు భారీ ఎత్తున ప్రవహించడం తో ప్రజలకు మరియు ప్రయానీకులకు చాలా ఇబ్బంది కలుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇదే రహదారిపై ప్రతినిత్యం ప్రయాణం చేస్తు ఉంటారు. కానీ అధికార ఎమ్మెల్యే మరియు ఎంపీ సమన్వయ లోపం వలన అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబ్జా కోరులు కాలువలు కబ్జాలు చేసి యదేచ్ఛగా వాళ్ళు ఫ్లాట్లు చేసుకోవడం వల్ల వరద నీరు గ్రామాల్లో చేరి అలాగే రహదారులపై చేరి ప్రజలను ఇబ్బంది కలిగిస్తూ అలాగే రవాణా సౌకర్యానికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నయని అన్నారు అలాగే తక్షణమే ఈ రోడ్డుపై బ్రిడ్జి నిర్మించాలని అలాగే నాలుగు లైన్ల రోడ్ వెయ్యాలని హెచ్చరించారు. సిరివెనకుంటకు వెళ్లే దారులు కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా నాలుగు కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగింది. అధికార ప్రజాప్రతినిధుల మరియు అధికారుల కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన బ్రిడ్జి నిర్మాణం అసంపూర్ణంగా ఉండిపోయింది ఇకనైనా మేలుకొని ఆ యొక్క బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేయాలని హెచ్చరించారు , నందనం నుండి నాగిరెడ్డిపల్లి నాలుగు లైన్ల రోడ్, హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం బిజెపి ఇద్దరు కేంద్ర మంత్రులు సిద్ధం గా ఉన్నారు, కేంద్ర నుండి నిధులు విడుదల చేసిన మెట్రో, భువనగిరి కోట, ఎయిమ్స్, అని పూర్తిగా కేంద్ర నిధులు అయిన్నపటికి స్థానిక ఎమ్మెల్యే, ఎం పీ లు సోషల్ మీడియా లో సొంత డబ్బా కొట్టుకొని హడావుడి చేయడం తప్ప ప్రజా సమస్యల పై దృష్టి లేదని అన్నారు. ఒకవేళ పూర్తి చేయని యెడల భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేసి గ్రామ గ్రామాన ఎమ్మెల్యే ని అడ్డుకొని వారి ప్రభుత్వ అసమర్థతను నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తామని హెచ్చరించారు.

అలాగే ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ గతంలో వర్ష ప్రభావం వలన ఇదే కాలువలో ఇద్దరు వ్యక్తులు కొట్టుకుపోయి చనిపోయిన గతాన్ని గుర్తు చేశారు ఇక పైన ఇలాంటివి జరగకుండా ప్రాణా నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు అలాగే పక్కన ఉన్న గ్రామాల్లో కబ్జాకోరుల కాలువలను కబ్జా చేయడం వలన నీళ్లు ఇండ్ల లోకి రావడం జరుగుతుందన్నారు ఈ కాలువలు కబ్జా కోరల చెర నుంచి విముక్తి కలిగించాలని కోరారు అలాగే అధికారులు తక్షణమే ఈ వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి గారు, జిల్లా కౌన్సిల్ మెంబర్ సురేష్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి ఆకుతోట రామకృష్ణ కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహ్మారావు మండల ప్రధాన కార్యదర్శి మాటూరీ అనిల్ గౌడ్,మండల సీనియర్ నాయకులు క్యాసాని శ్రీనివాస్, కొత్తపల్లి చంద్రశేఖర్,మాణిక్యం రెడ్డి, బూరుగు మణికంఠ,సాదీనేనిఉపేందర్ బూత్ అధ్యక్షులు గాదె శేఖర్, బొర్రా సత్యనారాయణ, BJYM దయ్యాలు కుమార్, అలాగే వివిధ మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**తక్షణమే మండల వ్యాప్త సమస్యలను పరిష్కరించాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ**




**భూదాన్ పోచంపల్లి, ఆగష్టు 29 (జనం సాక్షి):**
మండలంలోని వివిధ గ్రామాలు, పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ జూలూరు%-%రుద్రవెల్లి మధ్యలో అసంపూర్ణంగా ఉన్న బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని కోరారు. శివరెడ్డిగూడెం పంచాయతీ స్థలాన్ని అక్రమంగా రిజిస్టర్ చేసుకున్న సంఘటనలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆ స్థలాన్ని మళ్లీ పంచాయతీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రేణుపల్లి%-%పెద్ద రావులపల్లి రహదారి గుంతలతో నిండిపోయి ప్రమాదకరంగా మారిందని, తక్షణమే మరమ్మతులు చేసి డబుల్ రోడ్డు వేయాలని సూచించారు. అలాగే మండల వ్యాప్తంగా వర్షాల కారణంగా దెబ్బతిన్న గ్రామీణ రహదారులను పునరుద్ధరించాలని, జలాల్‌పూర్ చెరువు కట్టపై రక్షణ గోడ నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన హితవు పలికారు. పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా విస్తరించి 24 గంటల వైద్యం అందించాలని, జూబ్లక్‌పల్లి, పట్టణంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పేదలకు తక్షణమే పంపిణీ చేయాలని, రైతాంగం ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మాజీ కార్యదర్శులు పగిళ్ల లింగారెడ్డి, ప్రసాదం విష్ణు, సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, నెలకంటి జంగయ్య, నోముల కృష్ణారెడ్డి, పత్తి బిక్షపతి, సామ జంగారెడ్డి, వరాల మల్లారెడ్డి, కాగు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా డిప్యూటీ పోస్ట్ మాస్టర్ బొజ్జ సునీల్ కుమార్ కు అరుదైన గౌరవం

**పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల సేకరణలో మొదటి స్థానం**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లా డిప్యూటీ పోస్ట్ మాస్టర్ బొజ్జ సునీల్ కుమార్ కు అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ సర్కిల్ విభాగంలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల విభాగంలో అత్యధికంగా సూర్యాపేట జిల్లా నుంచి సేకరించి రాష్ట్రంలోనే మొదటి స్థానం సంపాదించారు.ఈ సందర్భంగా గురువారం హైదరాబాదులోని డాక్ భవన్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ పోస్ట్మాస్టర్ జనరల్ పీవీఎస్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాపత్రంతో పాటు షీల్డ్ బహుమానం అందుకున్నారు.అనంతరం రాష్ట్రంలో మొదటి స్థానం సాధించినందుకు సునీల్ కుమార్ ను ఆయన అభినందించారు.రాష్ట్రస్థాయిలో మొదట స్థానం సంపాదించి అవార్డు పొందడం పట్ల జిల్లా సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు, ఈస్ట్, వెస్ట్ ఇన్స్పెక్టర్లు, పోస్ట్మాస్టర్ ఇతర పోస్టల్ సిబ్బంది బొజ్జ సునీల్ కుమార్ ను అభినందించారు.

# పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

## గ్రామపంచాయతీ కార్మికులతో కలెక్టరేట్ ముందు ధర్నా జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్



**భువనగిరి, ఆగష్టు 29(జనంసాక్షి)**
గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలనీ,కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న వారిని సీనియారిటీ ప్రకారం పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటి పిలుపులో బాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానం పేరుతో ప్రభుత్వ రంగంలో ,ప్రైవేట్ రంగంలో సంవత్సరాల తరబడి శ్రమ దోపిడి,వెట్టిచాకిరి చేపిస్తున్నారని సీనియారిటీ ప్రకారం కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో అనేక పరిశ్రమలలో కనీస వేతనాలు అమలుకావడం లేదని విమర్శించారు.20 సంవత్సరాల కు పైగా పనిచేస్తున్న కనీసం పదివేల రూపాయల వేతనం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారి సీనియారిటీ ప్రకారం పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.గ్రామ పంచాయతీ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు 10 నెలల నుండి కొన్ని గ్రామలాలో వేతనాలు రాలేదని రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో వేతనం ఇవ్వడం లేదని వెంటనే పెండింగ్ లో ఉన్న వేతనాలు జిల్లా వ్యాపితంగా విడుదల చేయాలని లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. చౌటుప్పల్ ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుడు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందితే కాంట్రాక్టర్ కార్మికున్ని విధులనుండి తొలగించారని వెంటనే విధులలో కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.మోత్కూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు పీఎఫ్ నెలల తరబడి పెండింగ్లో ఉందని , కనీసం సబ్బులు , డ్రెస్ లు ఇస్తున్న పరిస్థితి లేదని విమర్శించారు. సమస్యలు పరిష్కారం కానియెడల పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా, గొరిగే సోములు ,జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ , తుర్కపల్లి సురేందర్, గడ్డం ఈశ్వర్,జిల్లా కమిటి సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, రాదారపు మల్లేష్, బండెల బిక్షపతి ,వివిధ రంగాల, పరిశ్రమల నాయకులు జమ్ము రాజశేఖర్,కృష్ణ ,చుక్కల కృష్ణ , మంద యాదగిరి, కూరెళ్ళ కృష్ణ, నకిరేకంటి రాము, శ్రీనివాస్ రెడ్డి, , కొండె నరసింహ, స్వామి,వెంకటేష్,మెంటే ఎల్లయ్య, లింగమ్మ,అనిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 12న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మహాధర్నా

## ఉద్యమకారులు భారీగా తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
ఎందరో అమరవీరుల ప్రాణత్యాగం, ఉద్యమకారుల పోరాట ఫలితంగా సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను పట్టించుకునే నాథుడు కరువయ్యాడని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కోతి మాధవి నివాసంలో సెప్టెంబర్ 12న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ఉద్యమ కారుల మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యమకారుల మద్దతు తో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరిస్తారని అనుకుంటే గత పదేండ్ల కాలంలో ఉద్యమకారులను ఆదుకున్నది ఏమి లేదన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించడం సోనియా గాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇవ్వడంతో తాము కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చి ఎన్నికల్లో గెలిపించుకున్నామన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు పెన్షన్ ఇస్తామని చెప్పి నేటి వరకు ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్



ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఉద్యమ కారులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించాలన్నారు. అస్సాం, ఒరిస్సా రాష్ట్రంలో మాదిరిగా 100 ఎకరాల్లో అమరవీరుల స్మృతి వనం ఏర్పాటు చేసి అందులో అమరుల చరిత్రను నిక్షిప్తం చేయాలన్నారు.ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలన్నారు.
30 వేల రూపాయల పెన్షన్ తో పాటు 25 లక్షల సామాన్య ప్రమాద బీమా, కార్పొరేట్ ఉచిత వైద్యాన్ని కల్పించాలన్నారు. ఉద్యమకారులు ఏదైనా వ్యాపారం చేసుకొని జీవితంలో నిలబడేలా 50శాతం సబ్సిడీతో కోటి రూపాయల రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇవే కాకుండా 12 రకాల డిమాండ్లతో సెప్టెంబర్ 12న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.
ఈ మహాధర్నా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టియు జేఏసీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కోతి మాధవి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి డోలక్ యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్, తెలంగాణ విద్యార్థి ఉద్య మకారుల సంఘం అధ్యక్షులు గుండాల సందీప్, లింగంపల్లి మురళి, కల్వకుర్తి అధ్యక్షురాలు ఏకశెట్టి పావని, జిల్లా అధ్యక్షుడు వీరబోయిన రవి, నాయకులు అమృనాయక్,మోత్కూరి మల్లేష్,బాబన్న, లింగిడి నగేష్, హజారి గణేష్, భైరబోయిన వెంకటేశ్వర్లు రెహమాన్ అలీ, చాంద్ పాషా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపం వద్ద విద్యుత్ షాక్ తో బాలుడు మృతి

**హాలియా, జనం సాక్షి ఆగస్టు 29:**



గణేష్ మండపం వద్ద విద్యుత్ షాక్ తో దండే మణికంఠ (11) అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం హాలియా మున్సిపాలిటీ అనుముల కె.వి కాలనీ గణేష్ మండపం వద్ద చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మణికంఠ అనే బాలుడు గణేష్ మండపం వద్ద యాంప్లి ఫైర్ లో పాటలు పెట్టే క్రమంలో విద్యుత్ వైర్ విద్యుత్ షాకుకు గురై మృతి చెందినట్లు తెలిపారు. సంఘటనా స్థలాన్ని హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్సై సాయి ప్రశాంతులు పరిశీలించి మండపంలో విద్యుత్ పనులను ఎలక్ట్రిషన్తో మాత్రమే చేయించాలని, తెగిన, బహిర్గత వైర్లను వాడకూడదని, పిల్లలను విద్యుత్ పరికరాల వద్దకు రానివ్వకూడదని సూచించారు.



# నిమజ్జన ఏర్పాట్లను సమన్వయంతో ఏర్పాటు చేయాలి

హాలియా, జనం సాక్షి , ఆగస్టు 29:
గణేష్ నిమజ్జన ఏర్పాట్లను అనుముల మండలంలోని ఆలీనగర్ ఎడమ కాలువ వద్ద అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు సూచించారు. శుక్రవారం 14వ మైలు ఎడమ కాలువను వారు పరిశీలించి అనంతరం మాట్లాడుతూ గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులకు తగు సూచనలు చేశారు. సమన్వయంతో పనిచేసి శాంతియుతంగా నిమజ్జనం జరిపించాలని ఆదేశించారు. వారి వెంట హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎంపీడీవో సుజాత, ఎస్సై సాయి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# మహిళా ఏఈఓలపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఏవోపై చర్యలు తీసుకోవాలి

## హుస్సేన్.. హ్యూమన్ రైట్స్ అధికారి

**తుంగతుర్తి ఆగస్టు 29 (జనంసాక్షి)**
తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ మహిళ ఏఈఓ ను అదే కార్యాలయంలో పనిచేస్తున్న మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ రాత్రి సమయంలో ఫోన్ చేసి అసభ్యంగా మాట్లాడుతున్నాడని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా హ్యూమన్ రైట్స్ అధికారి చల్ల మల్ల హుస్సేన్ అన్నారు. శుక్రవారం మహిళ చేసిన ఫిర్యాదు పై ఆయన తుంగతుర్తి శాఖ కార్యాలయానికి వచ్చి అగ్రికల్చర్ అధికారిని నిలదీశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఏఈఓపై అసభ్యకరంగా మాట్లాడిన తుంగతుర్తి ఏవో బాలకృష్ణ, నూతనకల్ ఏవో మురళిలపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మహిళ ఉద్యోగి మాట్లాడుతూ గురువారం రాత్రి సూర్యాపేటలో ఇంటికి వెళ్లిన సమయంలో రాత్రి పది గంటల సమయంలో వ్యవసాయ అధికారి ఫోన్లో అసభ్యకరంగా మాట్లాడి, బెదిరించినట్లు తెలిపింది. సమాజంలో మహిళలు కష్టపడి ఉద్యోగాలు చేస్తున్న తరుణంలో, ఈ విధంగా జరగడం సిగ్గుచేటనే ఆమె తెలిపింది. తక్షణమే జరిగిన సంఘటనపై జరిగిన సంఘటనపై జిల్లా ఎస్పీ పూర్తిస్థాయిలో విచారణ జరిపి, మహిళా ఉద్యోగులకు భద్రత కల్పించవలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు. తుంగతుర్తి నూతనకల్ ఏవోలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# శ్రవణ్ మృతి పట్ల ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంతాపం

**చౌటుప్పల్, ఆగస్టు 29 (జనం సాక్షి):**



ఇటీవల మృతిచెందిన మండల పరిధిలోని ధర్మోజీగూడెం గ్రామ బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు బత్తుల శ్రీహరి కుమారుడు బత్తుల శ్రవణ్ కుటుంబ సభ్యులను శుక్రవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. శ్రవణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రవణ్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు.